ప్రచురణార్హమైన

భారతదేశ సర్వోన్నత న్యాయస్థానము

సివిల్ అప్పీల్ అధికార పరిధి

సి.ఏ.నెం.3187-3188/1988 మరియు ఎస్.ఎల్.పి.(సి) నెం.13080/1988 లోని

229/1989 మరియు 623-624/1989లోని

క్యురేటివ్ పిటిషన్ (సి) నెంబర్లు 345-347/2010

యూనియన్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు ...వాదులు

వర్సస్

మెస్సర్స్ యూనియన్ కార్బైడ్ కార్పొరేషన్ మరియు ఇతరులు ...ప్రతివాదులు

ఉత్తర్వు

1. భోపాల్ లోని యజమాన్యమువహించి నిర్వహించబడిన మెస్సర్స్ యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెడ్ (ఇకముందు 'యు సి ఐ ఎల్ ' గా పేర్కొనబడు) వారికి చెందిన కర్మాగారమునుండి వెలువడిన ప్రాణాంతకమైన వాయువులు కారణంగా 1964 , డిసెంబర్ 2 మరియు 3 తేదీ రాత్రి భయంకరమైన విషాదకర సంఘటన జరిగింది. ఈ భారీ ప్రమాదాన్ని పరిమాణంలో మరియు విధ్వంసంలో అసమానమైనదని మరియు ప్రమాదకర అమానుష ప్రభావానికి అంతర్లీ నంగా వుండు భయంకర టెక్నాలజీకి ఇది ఒక భయంకర స్మారక చిహ్నమని ' ఈ కోర్టు ముద్ర వేసింది. ఈ దుర్ఘటన తర్వాత ఇచ్చిన పరిష్కారానికి పునః పరిశీలన కోరుతూ ప్రస్తుత క్యురేటివ్ పిటిషన్ ను భారత ప్రభుత్వము దాఖలు చేసినది.

దానికి నేపధ్యము మరియు ప్రస్తుత పిటిషన్ లో పరిహారములు

2. బాధితులకు పరిహారము ఇవ్వడానికి మరియు పరిహారాన్ని పంచడానికి ఒక సంస్థాగత ఏర్పాటుకొరకు 20-02-1985 లో భారత ప్రభుత్వముచే 1985 , భోపాల్ గ్యాస్ లీక్ డిజాస్టర్ (పరిహారముల ప్రక్రియ) చట్టం ( 'సదరు చట్టం 'గా ఇకముందు సూచించబడును) శాసనము

చేయబడింది. పరిహారం పొందడానికి హక్కున్న ప్రతి వ్యక్తి తరపున చర్య తీసుకోడానికి వారికి ప్రాతినిధ్యం వహించడానికి, ఈ చట్టం భారత ప్రభుత్వానికి ప్రత్యేక హక్కును ప్రధానంచేసింది. దావా చేయడానికి లేక ఇతర న్యాయచర్యలకొరకు మధ్యవర్తి పరిష్కారం చేసుకోడానికికూడ కేంద్రప్రభుత్వానికి అధికారమివ్వబడింది. తత్ఫలితంగా సదరు చట్టం , సెక్షన్ 9 క్రింద ప్రధానం చేయబడిన అధికార వినియోగంలో , భోపాల్ గ్యాస్ లీక్ డిజాస్టర్ (నమోదు మరియు పరిహార పరిష్కారముల) స్కీమ్, 1985 రూపకల్పన చేయబడింది. సదరు చట్టం సెక్షన్ 6 ప్రకారం , సంక్షేమ కమీషనరును నష్టపరిహారములకొరకు దాఖలు మరియు ప్రక్రియ పద్ధతితో ఈ పథకం వ్యవహరిస్తుంది.

3. ఆ తర్వాత , యూనియన్ కార్బైడ్ కు (ఇకముందు 'యూసీసీ' గా పిలువబడును) వ్యతిరేకంగా, న్యూయార్క్, సదరన్ డిస్ట్రిక్ట్ కు చెందిన , సంయుక్త రాష్ట్ర జిల్లా కోర్టులో , నష్ట పరిహారంకోసం అనేక చర్యలు తీసుకోబడినవి. ఈ విషాదం జరిగినప్పుడు , యు సి ఐ ఎల్ లో , న్యూయార్క్ కు చెందిన యు సి సి కి 50.9% వాటా కల్గియున్నది. ఇండియాలోని కోర్టులలోనే బద్ధుడై వున్నట్లు పేర్కొనుచూ , న్యూయార్కు కోర్టులకు న్యాయ అధికార పరిధి లేదని తిరస్కరించాలనే కారణాలపై యు సి సి వ్యతిరేకించింది. 10-06-1986 తేదీ ఉత్తర్వు ద్వారా న్యాయమూర్తి కీనాన్ ఈ వాదనను అంగీకరించారు, సాక్షుల హాజరీ మరియు ఇండియాలోని సాక్ష్యముతోపాటుగా అనేక అంశముల ఆధారంగా ఏకమొత్తంగా న్యాయచర్యలను కొట్టివేశారు. కానీ , ఇండియాలోని కోర్టులు న్యాయ అధికార పరిధికి లోబడివుంటాయను యు సి సి యొక్క వాంగ్మూలాన్ని ఈ ఉత్తర్వు లో పేర్కొన్నారు.

4. దాని ఫలితంగా , భోపాల్ జిల్లా కోర్టులో సుమారు 3.3 బిలియన్ల యు.ఎస్. డాలర్ల నష్ట పరిహారం కోరుతూ భారత ప్రభుత్వం, యు సి సి పై దావా వేసింది. బాధితులకు నష్ట పరిహారంకొరకు నిధుల అందుబాటుపై అనుమానంతో , కేంద్రము యు సి సి నుండి మధ్యంతర నష్టపరిహారాన్ని కోరింది. జిల్లా జడ్జి నుండి ఈ ప్రార్ధనకు అనుకూలమైన పరిగణన లభించింది. ఆయన , రూ. 350 కోట్లను మధ్యంతర నష్ట పరిహారంగా జమ చేయాలని యు సి సి ( UCC) ని ఆదేశిస్తూ 17-12-1987 లో మధ్యంత ఉత్తర్వును జారీ చేశారు. కానీ , యూనియన్ దాఖలు చేసిన రివిజన్ పిటిషన్లలో, మధ్య ప్రదేశ్ హై కోర్టు 04-04-1988 ఉత్తర్వు ద్వారా ఈ మొత్తాన్ని రూ.250 కోట్లకు తగ్గించింది.

5. ఈ ఉత్తర్వువలన నష్టపడిన ఇద్దరు పోరాడుతున్న కక్షిదారులు అనగా భారత ప్రభుత్వం మరియు యు సి సి , ఈ కోర్టులో ఎస్ ఎల్ పి లు దాఖలు చేశారు. బహుశః కోర్టుయొక్క స్వల్ప ప్రేరణలో, ఆ కోర్టు ఉత్తర్వుల షరతులలో కక్షిదారులు ఒక పరిష్కారానికి రావదానికి ప్రయత్నించారు. భోపాల్ గ్యాస్ దుర్ఘటననుండి తలెత్తిన మరియు సంబధించిన అన్నీ పరిహారములు , హక్కులు మరియు బాధ్యతల యొక్క పరిష్కారము క్రింద భారత ప్రభుత్వానికి 470 మిలియన్ల యు.ఎస్. డాలర్లు చెల్లించడానికి యు సి సి అంగీకరించింది మరియు కృషి విజయవంతమైంది. 1989 ఫిబ్రవరి నెల 14 మరియు 15 వ తేదీన ఈ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులలో పరిష్కారం లోని షరతులు వివరించబడినవి. యు.ఎస్.ఏ. కోర్టునందలి న్యాయ ప్రక్రియకు సంబధించి ఆధారములు , సంగ్రహ సమాచారము , వాదోపవాదములతోపాటుగా, వివిధ న్యాయచర్చలలో , వివిధ దశలలో కక్షిదారుల మధ్య ప్రతిపాదనలు మరియు ప్రతి–ప్రతిపాదనలు , శాసనపరమైన మరియు వాస్తవాల యొక్క క్లిష్టమైన అంశములు భోపాల్ గ్యాస్ దుర్ఘటన కారణంగా ఘోరమైన మానవ విపత్తు , దుర్ఘటన బాధితులకు , తక్షణ మరియు గణనీయమైన పరిహారం అందించడానికి ఏర్పడిన అత్యవసర పరిస్థితి , కక్షిదారులచే కోర్టులో ప్రవేశపెట్టిన వాస్తవాలు మరియు పరిస్థితులను చాలా రోజులుగా జాగరూకతతో కూడిన పరిశీలన జరిగిందని ఈ కోర్టు గమనించినది. అందువలన, 470 యు.ఎస్. మిలియన్ డాలర్ల మొత్తం న్యాయమైనది, సమానమైనది , మరియు సహేతుకమని గమనించబడింది. ఇది 31-03-1989 తేదీన లేక అంతకుముందు చెల్లించాలి మరియు ఈ ప్రక్రియలో అన్ని సివిల్ మరియు క్రిమినల్ చర్యలు ముగించబడాలి.

6. పరిష్కార ఉత్తర్వు జారీ చేయడానికి ఈ కోర్టును ఒప్పించడానికి కారణాలతో కూడిన విపులమైన ఉత్తర్వును 04-05-1989న జారీ చేసింది. ఇది **యూనియన్ కార్బైడ్ కార్పొరేషన్ వర్సస్ యూనియన్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు (1983) 3 ఎస్ సి సి 38** గా ప్రచురించబడింది. సదరు ఉత్తర్వులోని కొన్ని అంశాలను మేము ప్రముఖంగా చేయదల్చాము. ఉపశమనం కొరకు వత్తిడి పెడుతున్న తక్షణ అవసరం , పరిష్కారానికి ప్రేరేపించిన ప్రాధమిక పరిశీలనను ఈ కోర్టు గుర్తించింది. భయానక దుర్ఘటనవలన వేలాదిమంది నిరాశ్రయులైన వారి మనుగడ ప్రశ్నార్ధకమైనందువలన , తక్షణ నివారణను మంజూరు చేయడం అవసరమని పరిగణించబడింది. పరిష్కారం పరిణామానికి సంబంధించి సదరు ఉత్తర్వు పేరా 14 లో ఈ కోర్టు హెచ్చరికను జోడించింది. ఇంతకుముందు యసిసి 470 మిలియన్ల యు.ఎస్. డాలర్ల అవుట్ రైట్ డౌన్ పేమెంటుకన్న ఎక్కువ మొత్తాన్ని చెల్లించడానికి సముచిత అనుమానానికి కోర్టుముందు రుజువు చూపినట్లయితే ఇది న్యాయస్థానం స్వయంచాలకంగా

(సుయెమోటు) పరిష్కారాన్ని ఎందుకు రద్దు చేయరాదో కక్షిదారులు చూపించాల్సి ఉంటుంది మరియు కక్షిదారులు వారి అసలు స్థానానికి త్రోసివేయబడతారని పరిశీలించబడింది. పరిష్కరించబడిన మొత్తముయొక్క సహేతుకతపై చర్చ కొనసాగింది. సహేతుకతయొక్క ప్రశ్న ఖచ్చితమైన అంచనా ఆధారంగా అర్ధం చేసుకోవాల్సిన అవసరం లేదని అభిప్రాయపడింది. బదులుగా, పరిమాణమనేది విస్తృతమైన మరియు సాధారణ అంచనా అయినటువంటి పరిష్కారాలు జాప్యంలేకుండా వుంటుందా, అనిశ్చిత, మరియు తక్షణ చెల్లింపుకు హామీగ వుంటుందా అనేది అతి ముఖ్యం. కొన్ని ప్రాధమికంగా మరణాల కేసులు, గణనీయంగా నష్టపరిహారం చెల్లించదగిన వ్యక్తిగత గాయాలు వంటి కేసులలో వివాదంలోలేని సంఖ్య అధికంగా కొనసాగటం సముచితమని కోర్టు పరిగణించింది. హై కోర్టు యొక్క 04-04-1988 ఉత్తర్వులో వెలువడ్డ వాస్తవకథనాన్ని ఈ కోర్టు పరిశీలించింది. అందులో, ఈ దుర్ఘటన కారణంగా మొత్తం 2660 మంది చనిపోయినట్లు మరియు 30,000 నుండి 40 ,000 మంది తీవ్రగాయాలపాలైనట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకారం , రికార్డు చేయబడింది. ఆసుపత్రి రికార్డులనుండి ధృవీకరించబడినట్లుగా ఆ సమయంలో సుమారు 3000 మండి మృత్యువాత పడినట్లు మరియు ప్రాణాంతక మరియు తీవ్ర వ్యక్తిగత గాయాల కేసులు సంఖ్య 30,000 అని సుప్రీం కోర్టు ముందున్న గణాంకాలు, పరిహారం మొత్తాన్ని అంచనా వేయుటలో, పేర 24 లో ఈ క్రింది ఆధారాన్ని నిర్దేశించింది, అది ఈ క్రిందివిధంగా చదువబడుతుంది:

> "24. వ్యక్తిగత గాయాలకు సంబంధించి , శాశ్వత , పూర్తిగా పాక్షికంగా వైకల్యం కేసులుగా సుమారు 30,000 కేసులుగా అంచనా వేయబడింది. వైకల్యం పూర్తిగానా, లేక పాక్షికంగా మరియు స్థాయి ప్రకారం ఒక్కొక్కరికి రు.రెండు లక్షలనుండి రు.50 ,000/- వరకు పరిహారం అంచనా వేయబడింది. దాని లెక్క ఒక్కటే 250 కోట్ల రూపాయలు. తాత్కాలికంగా పూర్తిగా లేక పాక్షికంగా వైకల్యానికి , గాయముల స్వభావము మరియు పరిమాణము మరియు లక్ష రూపాయల నుండి క్రిందికి రు. 25 ,000/- ల పరిధిలోకి వచ్చే వైకల్యానికి పరిహారం ఇంకా 20 ,000 కేసులు తాత్కాలిక నిస్సత్తువ యొక్క పరిధిలోకే వచ్చే వాటికి అదనంగా 100 కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. మరణాంతకమైన కేసులు వీటికి సుమారు రు.500 కోట్లు కేటాయించే వీలున్నది మరియు అలాంటి తీవ్ర వ్యక్తిగత గాయలకేసులు లేక శాశ్వత లేక తాత్కాలిక స్వభావంగల మొత్తం 42000 కేసులు వదిలివేయబడినవి."

7. ప్రత్యేక సంస్థాగత వైద్యంకొరకు (రూ.25 కోట్లు) మరియు శాశ్వత/తాత్కాలిక వైకల్యములు , కానీ స్వల్ప గాయాలు , వ్యక్తిగత వస్తువులను కోల్పోవటం , పశువుల నష్టం మొదలగునవి (రూ.225 కోట్లు) వాటికోసం వ్యయ అంచనాలు వేశారు. 14% నుండి 14.5% గా వున్న మరియు పరిష్టరా నిధులపై వచ్చే వడ్డీ కూడా గణించబడింది.

8. పైన పేర్కొన్న విస్తృతమైన కేటాయింపుల విషయంలో ఒక ప్రత్యేక కేసులో , విస్తృత వర్గములోకి వస్తుందనిపిస్తే కూడ క్లెయిమెంటుకు ఏర్పాటుకు చెల్లించదగిన అసలు పరిహారం నిర్ణయించుటం సదరు చట్టానికి లోబడి అధికారులు చేయాల్సి వుంటుందని , స్పష్టంగా గమనించబడింది. ఏది ఏమైనా, 'పరిష్కారానికి సంబంధించిన ప్రాధమిక అంచనాలను' వ్యతిరేకించే విధంగా మరణానికి లేక వైకల్యానికి చెందిన మొత్తం కేసుల సంఖ్య ఎక్కువగా వుంటే , దాని సమీక్షాధికారాలను వినియోగించడానికి వెనుకాడబోమని కోర్టు నిర్ధారించింది.

9. పరిష్కారాన్ని నమోదు చేయడానికి ఈ కోర్టుకున్న అధికారాలపై సమీక్ష కొరకు దాఖలు ద్వారా పరిష్కారాన్ని తెరవడానికి ప్రైవేట్ పార్టీల ద్వారా ప్రయత్నానికి సంబంధించినది తదుపరి రౌండ్. **యూనియన్ కార్బైడ్ కార్పొరేషన్ మరియు ఇతరులు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు (1991) 4 ఎస్ సి సి 584** లో రాజ్యాంగ ధర్మాసనం ఈ అంశాన్ని పరిశీలించింది. ఒక హెచ్చరికతో పరిష్కారము సమర్ధించబడింది. పరిష్కారము ద్వారా క్రిమినల్ బాధ్యతలను హరించి వేయడం సరికాదని పేర్కొనబడింది మరియు అకారణంగా అసలు ఉత్తర్వులోని ఈ అంశము సమీక్షించబడింది. ఒక పరిష్కారానికి రావడానికి న్యాయమూర్తి రంగనాథమిశ్ర (అప్పటి) ఈ కోర్టుకు మార్గదర్శనం చేసిన అంశాలను విపులీకరించారు. యుసిసి యొక్క ఇండియా ఆస్తులు , ఆ సమయంలో యు సి ఎల్ ద్వారా , సుమారు రూ.100 కోట్లను వాస్తవాన్ని కోర్టు గుర్తించవల్సి ఉంటుంది. అందుచేత , ఆ మొత్తానికిమించిన ఏ డిక్రీయైన యు.ఎస్.ఏ. కోర్టులలో అమలుచేయాల్సి వుంటుంది. అటువంటి డిక్రీ కనుక ఇండియాలో అమలులో వున్న చట్టం ఆధారంగా నిర్ణయించబడితే అనగా పూర్తి బాధ్యత (యు.ఎస్.ఏ. లో ఆమోదించినదానికి వేరుగా వుంటుంది అనగా కఠినమైన బాధ్యత); అనుసరించాల్సిన ప్రక్రియ అనే ఆధారంగా డిక్రీ సవాలు చేయబడుతుంది మరియు అమలుచేయవీలుకాదు. మాతృక తీర్పులో పేర్కొన్నట్లుగా , త్వరితగతిని సహాయము ఆవశ్యకత అనేక విషయాలలో సమతుల్యత అనే అంశములపై ఆధీనత కల్గిన ప్రధాన తీర్పు ఉద్ఘాటించింది. మా ముందున్న ప్రస్తుత నినాదానికి సంబధించినంతవరకు , పరిహారము చాలదని కనుగొన్నట్లయితే ,

అనుసరించాల్సిన పద్ధతి గురించే , కోర్టుయొక్క పరిశీలనల ప్రాముఖ్యత తెల్పడానికి మేము ఇష్టపడుతున్నాము. యూనియన్ కార్బైడ్ కార్పొరేషన్ మరియు ఇతరులు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు (పైన పేర్కొన్న) , పేరా 198 లో పేర్కొనబడ్డాయి. అని ఈ క్రింది విధంగా చదువబడతాయి.

"198. జాగ్రత్తగా ఆలోచించినమీదట , పరిష్కారంయొక్క ప్రయోజనం బాధితులకు లేకుండా చేయడం సరియైన లేక తెలివైనదికాదని మాకనిపిస్తుంది , కానీ , ఏది ఏమైనా బహుశా జరకపోవచ్చు. ప్రస్తుత క్లైముదారులందరికీ నిర్ణయించిన పరిహారము ఇవ్వడానికి పరిహార నిధి సరిపోకపోతే , నిధి నిశ్శేషమై తర్వాత క్లయిము నిర్ణయింపబడిన వ్యక్తులను , వారంతటవారే కాపాడుకోవాలని వారిని వదిలివేయలేము. పరిష్కార విధ పరిమాణానికి సంబంధించి, అటువంటి అనుకోని స్థితి తలెత్తకపోవచ్చును. అటువంటి పరిస్థితి ఎదురైనట్లయితే, బాధితుల ప్రయోజనాన్ని కాపాడడానికి సముచితమైన మార్గము, ఒక శ్రేయో రాజ్యంగా మరియు పరిష్కారము చేయబడిన పరిస్థితి ఏదైతే వున్నదో , అది ఉన్నట్లయితే అట్టి లోపాన్ని సరిచేయడానికి , ఎటువంటి లోపము చేయరాదు. మేము ఆ ప్రకారంగా నిర్దేశించి ప్రకటిస్తాము."

10. శ్రేయోరాజ్యముగా , కేంద్ర ప్రభుత్వముపై బాధితుల ప్రయోజనం కాపాడడానికి బాధ్యత వుంటుంది, కేంద్రప్రభుత్వంయొక్క బాధ్యత విషయంలో , న్యాయమూర్తి అహ్మదీ అసమ్మతి తెల్పారు. ఏది ఏమైనా, సహజంగా అత్యధికుల అభిప్రాయం అమలవుతుంది.

11. సమీక్షలో గుర్తించవల్సిన మరో అంశము , అదే ప్రమాదంలోవున్న భోపాల్ ప్రజలు ; ఆ సమయంలో ఎటువంటి రోగ లక్షణాలు లేనందున పరిహారం కోరకుండావుండి , తర్వాత కాలంలో రోగ లక్షణాలు కనిపించవచ్చును. అంతేకాకుండా , విషప్రభావానికి లోనైనా , తల్లుల ఇంక పుట్టని పిల్లల గురించి జాగ్రత్త తీసుకోవాలి , అటువంటప్పుడు తర్వాత అటువంటి పిల్లలలో పుట్టుకతో వచ్చే లోపాలు పెరుగుతాయి. అటువంటి పర్యవసానంకొరకు గ్రూప్ మెడికల్ ఇన్సూరెన్స్ రక్షణ ఉద్దేశించారు. యూనియన్ కార్బైడ్ కార్పోరేషన్ మరియు ఇతరులు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు (పైన పేర్కొన్న) తీర్పు పేరా 207 లో పేర్కొనబడింది ; అది ఈ క్రింది విధంగా చదువబడుతుంది:

"207. జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లేక లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలనుండి సముచితమైన మెడికల్ గ్రూప్ ఇన్సూరెన్స్ రక్షణ పొందటంద్వారా, ముందుముందు బాధితులవటానికి అవకాశాలు ఆకస్మికంగా వచ్చే తరగతికి చెందు వారి పరిహారాలకొరకు అటువంటి ఆకస్మికాలను జాగ్రత్తలు తీసుకోవచ్చని మా అభిప్రాయము. ఇన్సూరెన్స్ బాధ్యత కోసం ఎటువంటి వ్యక్తిగత ద్రవ్య పరిమితి ఉండదు. భీమా రక్షణ వ్యవధి , రాబోయే కాలానికి ఎనిమిదేళ్లు వుండాలి. ఈ గ్రూప్ ఇన్సూరెన్స్ రక్షణ క్రింద సుమారుగా మరియు ఒక లక్ష మంది తక్కువ కాకుండా వుండాలి. విపత్తు సమయంలో భోపాల్ నగరంలోని తీవ్రంగా ప్రభావితులైన బాలల జనాభాకు సంబంధించి మరియు గత సంవత్సరాలలో జాతీయ సగటున జననాల రేట్లు మరియు తదుపరి జననాల ద్వారా జనాభాకు అదనంగా చేరిన జనాభాకు సంబంధించి భవిష్యత్ కాల నిఘాలో , ఈ సంఖ్య విస్తృతంగా వైద్య వర్గీకరణద్వారా ప్రభావితమైన వ్యక్తుల సంఖ్య , ప్రభావితులైన పిల్లల జనాభా శాతానికి అనుగుణంగా ఉంటుంది. ఆకస్మిక తరగతి భవిష్యకల బాధితులు , ప్రస్తుతమున్న మరియు తర్వాత పుట్టినవారికి సంబంధించవరకు ఈ భీమా రక్షణ వాస్తవంగా ఎప్పుడైనా పొందడానికి వీలుంటుంది. సాధ్యమగు క్లెయిమెంటు రెండు వర్గాలలోకి వస్తారు. సరియైన సమయంలో వున్నవారు; ఇంకా పుట్టబోయేవారు, మరియు పుట్టకలో లోపాలు ఏం ఇ సి యొక్క విషపూరిత ప్రభావంగా వారసత్వంగా లేక పుట్టుకతలోపమా అనేది గుర్తించవచ్చును."

12. సమయంలోగానే పరిహారం జమ చేయబడిన విషయంలో ఏ వివాదం లేదు.

13. ఆ తర్వాత బాధితుల తరపున పరిస్కారాలకొరకు ఎప్పటికప్పుడు కొన్ని ప్రయత్నాలు జరిగినవి. కానీ, కేంద్ర ప్రభుత్వం వాటిని వ్యతిరేకించింది మరియు అది విజయవంతం కాలేదు. భోపాల్ గ్యాస్ పీడిత మహిళా ఉద్యోగ సంఘం మరియు ఇంకొకరు వర్సస్ యూనియన్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు (2007) 9 SCC 707 లోఇటీవల జరిగినది అటువంటి ప్రయత్నమే.

14. ఈ కోర్టుయొక్క క్యురేటివ్ న్యాయ అధికార పరిధిలో , యూనియన్ ఆఫ్ ఇండియా ద్వారా , పరిష్కారము కుదిరిన 19 సంవత్సరాల (అనగా 2010 లో) తర్వాత దానిని తిరిగి మళ్ళీ తెరవాలని కోరుతూ దాఖలు చేసిన దరఖాస్తును మేము ఎదుర్కొనుచున్నాము. 02-05-1989 తేదీ ఉత్తర్వుతో ముగిసిన కేంద్రము రివ్యూ పిటిషన్ దాఖలు చేయకూడదనుకునుకున్న విషయము గమనించదగినది.

సహజంగానే, ప్రస్తుత దరఖాస్తులను యూసీసీ (UCC) తీవ్రంగా వ్యతిరేకించింది, అయితే, బాధితలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు పేర్కొన్న సమూహం, క్యురేటివ్ దరఖాస్తుల భుజలపై సవారీ చేయాలని ప్రయత్నించింది.

15. "వాస్తవాలు మరియు సమాచారముల తప్పుడు భావన" కారణంగా, క్యురేటివ్ పిటిషన్లు విస్తృతంగా ఊహించాయి, అవి పరిష్కారాల యొక్క రాశిని కుదించాయి. "అసంపూర్ణమైన వాస్తవాలు", ప్రత్యేకించి బాధితుల సంఖ్యకు సంబంధించి పరిష్కారాన్నే నిష్ఫలము చేశాయని వాదన. దీని ఆధారంగా పరిష్కారమొత్తాన్ని ఈ కోర్టు పునః పరిశీలించాల్సివుంటుంది. ఏది ఏమైనా, పరిష్కారము కనుక తిరిగి పరిశీలించాల్సివస్తే, అది దావాను పునః విచారించవల్సివస్తుందనేది కేంద్రము ఎప్పుడూ కోరుకోలేదు. ఆ వాస్తవాన్ని కేంద్ర ప్రభుత్వం చాలా చైతన్యములోనే వుందనేది మేము గుర్తించాలి. కేంద్ర ప్రభుత్వము ముఖంగా కోరేది పరిష్కారమొత్తాన్ని పెంచాలని అనగా, పరిష్కారముయొక్క వాస్తవాన్ని గౌరవ అటార్నీ జనరల్ శ్రీ ఆర్.వెంకటరమణి ప్రచారం చేసినట్లుగా కొనసాగించాలి.

16. దరఖాస్తులలో కేంద్రప్రభుత్వం పేర్కొన్న క్లెయిములు మూడు వర్గాలపై ఆధారపడివున్నాయి:

> "క్లెయిము–1: ఈ క్రింది ఆధారములపై సవాలు చేయబడిన తీర్పు మరియు ఉత్తరువులలోని తప్పుడు మరియు సరికాని వాస్తవాలు మరియు సమాచారాలని గ్రహించుటపై క్లెయిము.

i) మరణానికి చెందిన కేసుల గణనలో పొరపాటు–వాస్తవానికి 5,295 మరణాలు వుండగా కోర్టు నమోదుచేసిన మరణాల అంచనా 3000;

ii) తాత్కాలిక గాయాల కేసుల గణనలో పొరపాటు 'వాస్తవానికి తాత్కాలిక గాయముల కేసులు 35,455 ఉండగా, కోర్టు అంచనావేసి నమోదు చేసిన తాత్కాలిక గాయములు కేసుల సంఖ్య 20,000 గా నమోదు చేసింది;

iii) స్వల్ప గాయం కేసుల గణనలో పొరపాటు:– స్వల్పగాయాల కేసుల వాస్తవ సంఖ్య 5,27,894 ఉండగా, అంచనా వేసిన స్వల్ప గాయాలకేసుల అంచనా సంఖ్య 50,000.

iv) ఇతర కేసులు:– కొన్ని కేటగిరీలలో (అనగా శాశ్వత వైకల్యము , చాలా తీవ్ర గాయములు, ఆస్తి మరియు పశువుల నష్టము) కోర్టు ఊహించిన వాస్తవ సంఖ్య చాలా ఎక్కువగా వున్నది, ఫలితంగా ఆ కేటగిరీలలో అధిక పరిహారం ఇవ్వబడింది.”

17. క్యురేటివ్ పిటిషన్ దాఖలైన సమయంలో ఈ కేటగిరీ క్రింద క్లెయిము చేయబడిన మొత్తం రూ.675.96 కోట్లు. 11–10–2022 తేదీ ఉత్తర్వు ద్వారా ఈ కోర్టు , ఆ తేదీనాటికి అందుబాటులో వున్న తాజా గణాంకాల కోసం అభ్యర్థించింది. ఈ వివరములు పట్టిక రూపంలో ఈ క్రింద ఇవ్వబడినవి:

| వరుస సంఖ్య | వర్గము | సుప్రీం కోర్టు ఉత్తర్వు తేదీ 4.5.1989 | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ఊహించిన కేసుల సంఖ్య | అందించిన మొత్తము కొట్ల లో | సగటున మొత్తం | డిసెంబర్ 2010 నాటికి కేసుల సంఖ్య | డిసెంబర్ 31.10.2022 నాటికి కేసుల తేడా | 31.10.2022 నాటికి కావల్సిన అదనపు మొత్తలు | 31.10.2022 నాటికి కేసుల సంఖ్య | 31.10.2022 నాటికి కేసుల లో తేడా | చెల్లించ వల్సిన కావల్సిన అదనపు మొత్తం రూ. కోట్లులో |
| | | A | B | C | D | E=(A–D) | F=(E★C) | G | H=(A–G) | E=(H★C) |
| 1 | మరణాలు | 3000 | 70 | 2,33,000 | 5295 | 2295 | 53.47 | 5479 | 2479 | 57.76 |
| 2 | శాస్వత వైకల్యం | 30,000 | 250 | 83,000 | 4902 | –25098 | –208.3 | 5125 | –24875 | –206.5 |
| 3 | తాత్కాలిక వైకల్యం | 20,000 | 100 | 50,000 | 35,455 | 15,455 | 77.27 | 34.343 | 14,343 | 71.72 |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 4 | అత్యంత తీవ్రమైన కేసులు | 2000 | 80 | 4,00,000 | 42 | –1958 | –78.32 | 23 | –1.977 | –79.08 |
| 5 | స్వల్ప గాయాలు | 50,000 | 100 | 20,000 | 5,27,894 | 4,77,894 | 955.79 | 521727 | 477727 | 955.4 |
| 6 | ఆస్తి నష్టం | 50,000 | 75 | 15,000 | 555 | –49445 | –74.11 | 555 | –49445 | –74.17 |
| 7 | పశువుల నష్టం | 50,000 | 50 | 10,000 | 233 | –49761 | –49.77 | 233 | –49767 | –49.77 |
| 8 | మొత్తం | 2,05,000 | 725 | | 5,74,376 | | 975.96 | 57,385 | | 675.45 |

18. పట్టికలోని ఆఖరికాలం అదనపు మొత్తం చెల్లించాల్సివుంటుందని తెలుపుతుంది , మరణాలు మరియు తాత్కాలిక వైకల్యము విషయంలో కావల్సిన పరిహారంలో పెంపు ఉండగా శాశ్వత వైకల్యము మరియు అత్యంత క్లిష్టమైన కేసులతోపాటు ఆస్తి నష్టం మరియు ప్రాణ నష్టం కేసులలో అవసరమగు మొత్తాలలో కూడా తగ్గుదల వున్నది. అందుబాటులో వున్న ఆధారాల కారణంగా కేసుల వర్గీకరణలో కొన్న మార్పులు ఫలితంగా జరిగివుండవచ్చును. రూ.935.45 కోట్లు అదనపు మొత్తం అవసరమని పేర్కొన్న స్వల్ప గాయాల కేసుల అసలు పెంపుదలకు కారణాలు వివిధ సామాజిక కార్యాచరణ సంఘటనల నివేదనల దృష్ట్యా , 08-09-1992 న బాధితులకు పరిహారం మొత్తాన్ని పెంచాలని భారత ప్రభుత్వము ఒక నిర్ణయము తీసుకున్నది.

"క్లయిము 2: సహాయము మరియు పునరావాసల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించిన వ్యయము కారణంగా , రూ.1,743.15 కోట్లకే క్లెయిము "

19. పైన పేర్కొన్న క్లెయిము రూ.4 ,949.67 కోట్లుగా మరింత అప్డేట్ చేయబడింది.

"క్లయిమ్- III: "పర్యావరణ క్షీణత కారణంగా రూ.315.70 కోట్లు క్లేయిము"

20. ఈ కేటగిరీ క్రింద అప్ డేట్ చేయబడ్డ మొత్తము రూ.486.78 కోట్లు.

21. పరిష్కారములను చాలా సంవత్సరాల తర్వాత సవరించిన మొత్తం క్లయిము చేయబడినందువల్ల, కేంద్రప్రభుత్వం కూడా ఏమని క్లైయిము చేసిందంటే ; రూపాయి విలువలో తరుగుదల, వడ్డీరేటు , కొనుగోలు శక్తితో సామ్యము ద్రవ్యోల్బణ సూచీలను లెక్కలోనికి తీసుకోవాలి. ఈ పరిగణనలు ప్రత్యామ్నాయంగా అభ్యర్థించబడినవి. ఈ క్రింది పట్టికలో సంగ్రహీకరించబడ్డాయి:

| ఎంపికలు | క్లైయిము–I | | క్లైయిము –II | | క్లైయిము–III | | మొత్తము | |
|---|---|---|---|---|---|---|---|---|
| | 2010 | 2022 | 2010 | 2022 | 2010 | 2022 | 2010 | 2022 |
| ఎంపిక–I | 5786.07★ | 8562.09★ | 1743.15 | 4949.7 | 315.7 | 486.78 | 7845 | 13999 |
| ఎంపిక–II | 3298.69$ | 7130.16$ | 1743.15 | 4949.7 | 315.7 | 486.78 | 5358 | 12567 |
| ఎంపిక–III | 2939.36& | 6744.8& | 1743.15 | 4949.7 | 315.7 | 486.78 | 4995 | 12181 |

★వార్షిక ఎల్ఐబిఓఆర్(LIBOR) ఆధారంగా లెక్కలు.

$ పారిశ్రామిక కార్మికుల కొరకు వినియోగదారుల ధరల వర్తింపు చేయడం ద్వారా గణనలు

& మరియు 7% చక్ర వడ్డీ ఆధారం లెక్కలు

యూసీసీ యొక్క వాదనలు:

22. యూసీసీ తరపున హాజరైన శ్రీ హరీష్ సాల్వే , క్యురేటివ్ పిటిషన్లను తీవ్రంగా వ్యతిరేకించారు.

23. పరిష్కారమైన రెండు దశాబ్దాల తర్వాత క్యురేటివ్ పిటిషన్లయొక్క అసలు నిర్వహణ యోగ్యతపైనే ప్రాధమిక అభ్యంతరమున్నది. **రూప అశోక్ హుర్రా వర్సెస్ అశోక్ హుర్రా మరియు ఇంకొకరు (2002) 4 ఎస్ సి సి 388** **లో** పొందుపరచిన సూత్రాలకు ఇది భంగమని వాదించబడింది, ఇందులో ఈ కోర్టు తన క్యురేటివ్ న్యాయ అధికార పరిధికి చాలా పరిమితిపైన ఆకృతులను నిర్దేశించింది:

"51. అయినప్పటికీ పిటిషనరు 1) దావాలో అతను కక్షిదారుడు కానప్పటికీ అందు సహజ న్యాయసూత్రాల ఉల్లంఘన జరిగినట్లు నిరూపించినా కానీ , అతని ప్రయోజనాన్ని తీర్పు కనుక వ్యతిరేకంగా ప్రభావం చూపిన లేక దావాలో అతను కక్షిదారుడు , న్యాయచర్యల నోటీసుఅతనికి అందచేయలేదు మరియు నోటీసు అందుకున్నట్లు దావా కొనసాగినా మరియు 2) దావా అంశములతో అతని సంబంధాన్ని న్యాయమూర్తి న్యాయచర్యలలో వెల్లడించకపోయిన లేక కక్షిదారులు పక్షపాతమును అనుమానించుటకు అవకాశం ఇచ్చిన మరియు తీర్పు పిటిషనర్లు వ్యతిరేకంగా ప్రభావితుని చేసినా అతను ఒక హక్కుగా ఉపశమనం పొందడానికి అతను అర్హుడని మేము అనుకుంటున్నాము"

24. ప్రస్తుత క్యురేటివ్ పిటిషన్లు , ఈ పరిమితులు దేనిలోనికి రాదని నివేదించబడినది. **రూప అశోక్ హుర్రా (పైన పేర్కొన్న)** లో పేరా 52 ఆధారంగా , యుసిసి తరపు న్యాయవాది మరొక విధానపరమైన లోపాన్ని ప్రముఖంగా పేర్కొన్నారు, అందులో క్యురేటివ్ పిటిషన్లో పేర్కొన్న ఆధారాలు, రివ్యూ పిటిషన్లో తీసుకున్నట్లు పిటిషనర్ ప్రత్యేకించి నిర్ధారించవల్సియుంటుంది మరియు ఆ తర్వాత సర్క్యులేషన్ ద్వారా కొట్టివేయబడింది. భారత ప్రభుత్వము రివ్యూ పిటిషన్ (న్లు) దాఖలు చేయనందువలన , క్యురేటివ్ పిటిషన్లను ఆదిలోనే తిరస్కరించవల్సింది.

25. ప్రతిస్పందనగా , యనయొక్క క్యురేటివ్ న్యాయ అధికార పరిధి షరతులలో రూప అశోక్ హుర్రా (పైన పేర్కొన్న) లో నిర్దేశించిన నిబంధనలకు పరిమితంకాకుండా ఒక నూతన ఒరవడిని నిర్దేశించుట ఈ కోర్టుయొక్క విశిష్టాధికారమని అటార్నీ జనరల్ వాదించారు.

నిర్వహణ యోగ్యతపై

26. ఈ ప్రాథమిక అంశముపై , ఈ క్యురేటివ్ పిటిషన్ అనేది , ఈ కోర్టుయొక్క తుది తీర్పుకు పునః పరిశీలనకు సంబంధించినది, ప్రత్యేకించి ఇది ఇంతకుముందే ఈ కోర్టుయొక్క పునః విచారణ న్యాయ అధికార పరిధిద్వారా అటువంటి పునః పరీక్షకు గురియైంది. ఈ కోర్టుయొక్క పునః పరిశీలనాధికార పరిధే చాలా పరిమితమైంది కాబట్టి, విస్తార స్వభావంగల క్యురేటివ్ అధికార పరిధి కల్పన చేయగలదు అనేది, స్వీకరించటానికి మాకు చాలా కష్టంగా అనిపిస్తున్నది.

27. ఈ కేసులోని వాస్తవాలలో , పరిష్కారాన్ని నోమోదు చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా పునః పరిశీలన దరఖాస్తులు దాఖలైనప్పుడు, భారత ప్రభుత్వము దానిని బలపర్చాలని కోరుకున్నాడని మేము ఇంతకుముందే గమనించాలికనీ, ఆ తర్వాయ పరిష్కారాన్ని తిరిగి పరిశీలనకొరకు వేసిన అన్నీ ఇతర దరఖాస్తులు కేంద్రము వ్యతిరేకించింది. పరిషకారాన్ని రద్దు చేయించడం కేంద్రము ప్రయత్నం కాదుకని పరిష్కారం మొత్తాన్ని పెంపుదలకోసమే (టాప్ అప్) కేవలం అటువంటి వ్యూహం ఎన్నుకున్నాడని మాకు అర్థమైంది.

28. క్యురేటివ్ పిటిషన్ల ద్వారా అటువంటి అసమానమైన సహాయమును మంజూరు మరియు అటువంటి ప్రార్థనను స్వీకరించడానికి మాకు చాలా సంకోచమున్నది. రూపా అశోక్ హుర్రా (పైన పేర్కొన్న) లో , క్యురేటివ్ పిటిషన్ ను విచారించదగిన అన్ని అంశాలను పరిగణించడానికి ఈ కోర్టు ఎంచుకొనప్పటికీ, తన స్వభావిక అధికారాన్ని ఒక విధిక వినియోగించరాదను తన పరిశీలనలో కోర్టు చాలా స్పష్టత వుంది మరియు పునః పరిశీలన దరఖాస్తు కొట్టివేయుట ద్వారా అంతిమంగా వున్నట్టి ఈ కోర్టుయొక్క ఒక ఉత్తర్వును పునః పరిగణించుటకు చాలా జాగ్రత్తగా వుండాలి. అయినప్పటికీ , మా ముందున్న అంశాల యొక్క స్వభావాన్ని దృష్టిలో వుంచుకున్నట్లయితే , పైన పేర్కొన్న అభ్యంతరం కాకుండా, క్యురేటివ్ పిటిషన్ (ల్ల) ను పరిశీలించటం కూడా మంచిదే అవుతుంది.

<u>విశిష్టతలపై:</u>

29. క్యురేటివ్ పిటిషన్లలోని క్లెయిముల విశిష్టతలపై అభ్యంతరాలను చూసినట్లయితే జమచేయవల్సియున్న 470 యు.ఎస్. మిలియన్ డాలర్లు (రూ.750 కోట్లు) ఆ విధంగానే జమ చేయబడినవని మరియు అందువలన పరిష్కారము రద్దు చేయాల్సివస్తే , అప్పుడు దావాను పునరుద్ధరించడమే ఒకే పరిణామమని , యు.సి.సి. న్యాయవాది గట్టిగా పేర్కొన్నారు. సహజపరిణామంగా, భారత ప్రభుత్వం , యు.సి.సి. యొక్క బాధ్యతను రుజువు చేయడానికి సాక్ష్యం చూపవల్సియుంటుంది మరియు భారత ప్రభుత్వంద్వారా వడ్డీతో పాటు 470 యు.ఎస్.మిలియన్ డాలర్లు తిరిగి చెల్లించి వేయబడటానికి యు.సి.సి. అర్హత కల్గియుంటుంది.

30. 2007 వ సంవత్సరంలో , పరిష్కారం మొత్తాన్ని పెంపుదలను కొరడానికి మధ్యంతర దరఖాస్తులద్వారా ప్రైవెట్ సంస్థలద్వారా ప్రయత్నించడం జరిగిందని భోపాల్ గ్యాస్ వేడితో మహిళా ఉద్యోగ సంఘంలో (పైన పేర్కొన్న) ఈ ప్రార్థన , అంశము ఇంతకుముందే పరిష్కరించబడిందనే కారణంగా, పరిష్కారాన్ని పునః పరిశీలించడం కుదరదని , తిరస్కరించబడింది. బాధితులైన వ్యక్తులు

మరియు సంస్థలు సంబంధించి పరిహారం మొత్తంలో ఏవైనా ఫిర్యాదుల విషయంలో సదరు చట్టంకింద ఏర్పాటైన అర్హత గల అధికారులు వాటిని పరిష్కరించాలి. గుర్తించాల్సిన ఏమిటంటే , ప్రైవేట్ పార్టీల అభ్యర్ధనను భారత ప్రభుత్వం వ్యతిరేకించినది మరియు క్లెయిములు పరిష్కరించబడి మరియు సదరు చట్టం క్రింద ఏర్పాటు చేసిన పథకంయొక్క షరతులపై పరిహారం చెల్లించబడిందని ఈ కోర్టులో తన స్థితిని పేర్కొన్నది.

31. పైన పేర్కొన్నది , ప్రస్తుత క్యురేటివ్ పిటిషన్లు దాఖలుకు ముందటే తాజా ప్రయత్నము. కానీ , దీనికిముందు, కొన్ని ప్రైవేట్ సంస్థలు, పరిష్కారనిధిలో మిగులుగా వున్న మొత్తమును పంచటం కోసం మధ్యంతర దరఖాస్తులు దాఖలుచేశారు. **యూనియన్ కార్బైడ్ కార్పొరేషన్ లిమిటెడ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2006)** 13 SCC 321 లో పరిష్కార ఫండ్ లో సుమారు రూ.1,503.01 కోట్లు ఆ తేదీనాటికి అందుబాటులో వున్నాయని , మరియు ఈ మొత్తాన్ని దామాషా ప్రకారం క్లెయిములు పరిష్కరించబడిన వ్యక్తులకు పంపిణీ చేయాలని ఆదేశించింది.

32. ఈ ఫండ్ వృద్ధికి రెండు కారణాలు వున్నట్లు కనుపించుచున్నది ( a) దానిపై వడ్డీ మరియు b) మరీ ముఖ్యంగా, యు.ఎస్. డాలర్ కు అనుకూలంగా మారక విలువలో హెచ్చుతగ్గులు. యు.సి.సి. వ్యతిరేక దిశలో ఊహాజనిత హెచ్చుతగ్గుల ప్రయోజనాన్ని పొందలేదని , అంటే రూపాయి కి అనుకూలంగా లేదని నివేదించడంలో అటార్నీ జనరల్ సరియైనదేనని మేము తొందరపడి పేర్కొనవచ్చును.ఏమైనప్పటికీ, గడిచిన కాలాన్ని పరిగణిస్తే పరిష్కారనిధి మరియు దానినుండి చెల్లింపులు గణనీయంగా పేరిగిందనేది వాస్తవము.

33. ఆ తర్వాత , యు.సి.సి. న్యాయవాది, 14-02-1989 మరియు 15-02-1989 తేదీన కోర్టు ఉత్తర్వులలోని భాష పరిష్కారముల యొక్క సమగ్ర స్వభావంలో ఎటువంటి అనుమానం లేదని , వాదించారు. వారి బాధ్యతపై నివేదిక లేకున్నా కూడా యూసి సి పరిష్కారానికి ఒప్పుకున్నారు. యూసి సి యొక్క ఇండియాలో నిర్వహణలో వున్నక్యూ సి ఐఎల్ యు సి వేయబడింది. ఒక పూర్తి పరిష్కారము అనుఆధారము పై మాత్రమే పరిష్కారము అంగీకరించబడింది , అది ఏటువంటి న్యాయ ప్రక్రియకు లోనూ కాకుండానట్లుగా ముగిసింది. పరిష్కారము మరియు అంతిమ ఆమోద ముద్రగా ; 15.02.1989 తేదీ ఈ కోర్టు ఉత్తవు రాబోవు కాలంలో యు సి సి పై ఏదైనా దావా లేక క్లెయిము లేక సివిల్ ఫిర్యాదును, భారత ప్రభుత్వముచే ఎదుర్కొనుటను నిశ్చయి పర్చకొనుటకు భారతి ప్రభుత్వము

మరియు మధ్య ప్రదేశ్ రాష్ట్రముల పై భాద్యతను విధించింది మరియు ఆ ఉత్తర్వులోని షరతులపై పరిష్కరించబడవలేను.

34. రివ్యూ తీర్పు పరిష్కారములోని ప్రాధమిక అంచనాలను ధృవీకరించిందని మరియు క్రిమినల్ చర్యల ముగింపును తప్ప పరిష్కారాన్ని సమర్ధించిందని కోరబడింది. అంతే కాకుండా ప్రస్తుత క్యురేటివ్ పిటిషన్లో లేవనెత్త చర్చన అంశములు , వాస్తవానికి ప్రైవేట్ పార్టీలు దాఖలు చేసిన రివ్యూ పిటిషన్లో లేవనెత్తబడినవి మరియు 03.10.1991 తేదీ నటి ఈ కోర్టు ఉత్తర్వు ద్వారా అంతిమంగా పరిష్కరించబడింది.

35. అందువల్ల, భారత దేశము యొక్క క్లెయిము లోని సారాంశము అనగామరణాలు , గాయాలు మొదలగు వాటి గణనలో తప్పిదమును వాస్తవంగా ఈ కోర్టు తన రివ్యూ తీర్పులో ప్రస్తావించబడిందని వాదించబడింది ఈ న్యాయస్థానం లక్షణాలు కనుపించని తర్వాత అస్వస్థత పొందే వ్యక్తుల ప్రమాదం గురించి వ్యవహరించింది మరియు వైద్య పర్యవేక్షణ మరియు భాధితులకు వైద్యం అందించాలని భారత ప్రభుత్వాని ఆదేశించింది.పరిష్కార నిధిలో ఏదైనా లోటు ఏర్పడితే అటువంటి లోటును పూరించదానికి భారత ప్రభుత్వముపై ఒకశ్రేయోరాష్ట్రాలుగా భాద్యత ఉంచబడింది. సమస్య యొక్క సంకిష్టత మరియు సుదీర్ఘమైన సమగ్రమైన మరియు అనిశ్చిత వ్యాఖ్యలు నుండి బాధితులను రక్షించాల్సిన అవసరాన్ని దృష్టిలోవుంచుకుని అర్హత లేక న్యాయితలను ఏనివిల్(anvil) పై ప్రశ్నించుట ద్వారా పరిష్కారము యొక్క ప్రయోజనాలను కింద పరచడం ప్రమాదకరమని శ్రీ సాల్వే దృడంగా పేర్కొన్నారు.

36. ఈ కోర్టు జారీ చేసిన పరిష్కార డిక్రీ , యు సి సి యొక్క భాద్యత పైనగాని లేక చెల్లించవల్సిన పరిహారము యొక్క పరిమాణము పై గాను తీర్పు కాదని , ఎందుకంటే దావా ఎప్పుడూ విచారింపబడలేదని వాదన చేయబడింది ఇరు కక్షిదారు ;ఏ అనుమతి లేకుండా ఏకాభిప్రాయ పరిష్కారము ఏకపక్షంగా పెంపుచేయబడదు. పరిష్కారని వ్యతిరేకంగా భారత ప్రభుత్వము ఎటువంటి ఆరోపణలు చేయ లేదు లేక దానిని రద్దుచేయడానికి ఏ ఆధారము లేదు. పరిష్కారాన్ని రద్దుచేయటంలో వచ్చే పరిణామములు కేంద్రానికి పూర్తిగా తెలుసును మరియు అందువలన పరిష్కారమొత్తాన్ని పెంపు కోసమే పిటిషన్లో వారి అభ్యర్ధన పరిమితించేయబడింది.

37. పొరపాటు జరిగిందనుటకు ఎటువంటి ప్రాధమిక భావనా లేదని కూడా నొక్కి చెప్పబడింది. పై ఉదహరించిన పట్టికలో భారీ మార్పు ఉన్న ఒకే లెక్క స్వల్పగాయాలుకు చెందిన దీని కనిపించుచున్నది కానీ విపత్తు జరిగిన తర్వాత గాయముల భాధితుల కొరకు యూనియన్ యొక్క స్వంత వర్గీకరణ మరియు అధిక సంఖ్యలో బాధితుల సహాయ రక్షణను విస్తృతించేయడానికి వారిని నిర్ణయము యొక్క ఫలితము ఆర్ బి ఐ వద్ద రూ. 500 కోట్లు కన్నా అందుబాటులో వున్నట్లుగా ఈ కోర్టు 19.05.2004 ఉత్తర్వులో గుర్తించిన వాస్తవం నుండి వెల్ల డౌతున్నట్లుగా యూనియన్ వద్ద అధిక మొత్తం లో నిధులు అందుబాటులో వున్నదువల్లనే ఇది సాధ్యమైంది మరియు తత్ఫలితంగా దయాషా ప్రాతిపదికన దానిని పంపిణీకి ప్రధానం చేసారు , సంక్షేమ కమిషనరూ, మొదటి రౌండ్ లో రూ.1,548.95 కోట్లు చెల్లించిన తర్వాత మరో రూ. 1,509.14 కోట్లు దామాషా ప్రాతి పదికన పంపిణీ చేయబడ్డాయని , రికార్డు చేశారు. ఇలా మొత్తం రూ. 3000 కోట్లకు పైగా బాధితులకు చెల్లించారు.

38. బాధితులను ఆదుకునేందుకు రూ.50 కోట్లు ఇంకా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద వున్నాయని అటార్నీ జనరల్ వాస్తవానికి మా సమక్షమున అంగీకరించారు.

39. భాధితులను ప్రాతినిధ్యము వహిస్తున్న సంస్థలైన మధ్యలో జోక్యం చేసుకొను వారు కూడా ఇటువంటి వాదనలే లేవనెత్తారు మరియు వారి అభ్యర్ధన కూడా పరిష్కారం మొత్తాన్ని పెంచాలనేదే అని మేము గుర్తించాల్సివుంటుంది. పెంపుదలను కోరుతున్నప్పుడు సీనియర్ న్యాయవాది శ్రీ సంజయ్ పారేఖ్, అటార్నీ జనరల్ యొక్క వాదనలకు అద్దంపట్టినట్లుగా కనిపించింది. అంతే కాకుండా ఆసుపత్రంలో చికిత్స పొందిన భాధితుల ప్రయోజనం కోసం వైద్య రికార్డులను డిజిటైజేషన్, చేయడం ద్వారా వారి గాయములకు న్యాయమైన అంచనా వేయడానికి వీలుంటుందని ఆయన అభ్యర్థించారు. ఈ అంశము మధ్య ప్రదేశ్ హై కోర్టులో పెండింగ్ లో వుందని పేర్కొనబడింది.

**<u>విశ్లేషణ:</u>**

40. మేము మా యొక్క ఆందోళనతో కూడిన పరిశీలనతో ఇరు పక్షాల వాదనలను పరిశీలించా ము. భయంకరమైన దుర్ఘటన భాధితుల పట్ల సానుభూతి వ్యక్తంచేస్తున్నప్పటికీ పరిష్కరించబడిన న్యాయ సూత్రాలను నిర్లక్ష్యము చేయలేము , ప్రత్యేకించి నివారణ దశలో పీడితులకుకేవల సానుభూతి

సర్వరోగ నివారణని అందించుటకు మాకు అధికారమివ్వ   దు;  మరీ ఎక్కువగా   వివాద  స్వభావాన్ని పరిశీలిస్తున్నప్పుడు మరియు అనేక సందర్భాలలో పరిష్కారానికి ఈ కోర్టు తన ఆలోచనను అన్వయించినప్పుడు.

41.  అసలు పరిష్కారానికి అసలు ఆధారమే    ,  బాధితులకు తక్షణ సహాయం అందిచడం వైద్య సహాయం ద్వారా పున     రావాస   చర్యలు,సౌకర్యాలు ఏర్పాటు చేయడం. మొదలగునవి ప్రతి అడుగులోనూ,  ఈ కోర్టు స్పష్టంగా పరిశీలించింది. పరిష్కారాన్ని రికార్డు చేసిన ఉత్తరువులు గాని     , దానికి కారాణాలను విఫలీకరించన ఉత్తర్వు మరియు పునః పరిశీలన తీర్పులోగాని. ఈ కోర్టు మరియు యూనియన్ పైమోసం జరిగినట్లు అర్ధరాత్రి పరిష్కారము ఉందని జోక్యం చేసుకున్న వారి న్యాయవాది శ్రీ మతి కరుణానంది  నిరూపించడానికి చేసిన ప్రయత్నాన్ని అందువలన మేము అభినందించము. పరిష్కారానికి సంబంధించినది విషయంలో కోర్టు స్పష్టంగా  నిమగ్నమైంవుంది  మరియు అనేక సిట్టింగాలు మరియు పర్యాయములని విచారణ తర్వాత ఇది అత్యంత సముచితమైన చర్య.

42.  సరిపోవుట  అను  అంశానికిస్తే  కేంద్ర   ము యొక్క గుణాంకాల ప్రకారం వెలువడిన వాస్తవ కథాంశమును కూడా  మనం గమనించాలి. స్వల్పగాయాల  కేసులు మినహా పైనఉదహరించిన పట్టికలో కనిపింస్తున్న   దాన్ని పరిష్కారాలు మొత్తము ఎక్కువగావున్నది  చిన్నగాయాలకు సంబందించిన  విషయానికి  50,000 నుండి రూ.  4 లక్షలు(అసలు మరియు దామాషా ప్రాతిపదిక పరిహారం) ఆ విధి లేని రాత్రి గ్యాస్  బాదిత భోపాల్ ప్రాంతాలలో కేవలం వున్నవారికి  అదనంగా రూ. 50,000/-  చెల్లించబడినవని సి విల్ అప్పీల్ నెం.    3187-88/1988 లోని ఐ.ఏ.నెం.లు.  48-49/2004 లో కేంద్రము యొక్క స్వంత అఫిడవిట్ నుండి వి      దితమవుతున్నది. అ న్ని  తరగతుల వారికి పరిహారం మొత్తంలో చాలా ఎక్కువ గానే వుంది మరియు దామాషా ప్రాతిపదికన మిగిలిన మొత్తాన్ని పంపిణీ చేసిన తర్వాత వాస్తవానికి  పరిహారం రేటు రెండు రెట్లు చేయబడిందని సదరు అఫిడవిట్ లో అంగీకరించబడింది. గౌరవ అటార్నీ జనరల్ ప్రకారం పంపిణీ చేయకుండా రూ .    50 కోట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద మిగిలినవి.

43.   డాలర్ మారక రేటు పెరిగినందు వలన యూనియన్ అనుకూలంగా మారకపు రేటు పనిచేసిందను వాస్తవం మాకు తెలిసిందే.  పరిష్కారము మొత్తము మీద కొంత వడ్డీ కూడా నచ్చింది.అధిక మొత్తంలో  క్లె యిమెంట్లుకు కేటయిచడానికి కేంద్రానికి కొంత వీలు కల్పించింది.

44. అటువంటి సంఘటనలు జరిగినప్పుడు ఏ పరిహార మొత్తము వాస్తవానికి సరిపోదు అని మాకు తెలుసు. ఏదేమైనా ద్రవ్య సంబంధమైన నిర్ణయము జరగాల్సివుంది మరియు సాధారణ చట్టానికి తెలిసిన పరిహార యంత్రాంగాలు ఏకమొత్తంగా పరిష్కారాలు. ప్రత్యు మ్మయ ఎంపిక కన్నాఇది చాలా మంచిది దాని వలన విచారణ ఎప్పుడు ముగుస్తుందో తెలియక దావాను విచారణకు అనుమతించబడుతుంది . ఈ నిర్ణయముతదుపరి అ ప్పీళ్ళకులోబడివుంటుంది మరియు అమలు ప్రక్రియ ప్రత్యేకంచి ; ఇండియాలో యు సి ఐఎల్ యొక్కఆస్తులు సుమారు రూ 100 కోట్లు మాత్రమే. పరిష్కారము లే కుండ బాధితులకు సత్వర నిధిలు అందుబాటులోవుండేవికాదు. పరిష్కారమునకు చేరేయుందు అన్నీ అంశాలు ఈ కోర్టులో చర్చించబడినవి.

45. చట్టము స్థాపించిన ప్రక్రియ ద్వారా అన్నీ క్లెయిమును కమీషనరు పరిష్కరించారు అనేది కేంద్రాలు యొక్క స్వంత నిర్ణయములు , అందులో అప్పీలుకు వీలును కల్పించారు. అంతేకాక 19.07.2004 నటి ఈ కోర్టు ఉత్తర్వులో ముగిసిన ప్రక్రియలో పరిష్కారం మొత్తము వాస్తవ అవసరానికి మించి వున్నట్లుగా కనుగొనబడింది. మరియుఅందువలన చట్టం క్రింద ఎదైతే సహేతుకంగా వారికివ్వబడిందో దానికన్నా ఇచ్చిన పరిహారం చాలా ఎక్కువ ఇది క్లాయిమెట్ కు నష్ట పరిహారమునకు పరిష్కారాలు మొత్తం సరిపోదుందనటాన్ని ఇది బలపరుస్తుంది.

46. ఆ విధంగా చేయటానికి ప్రైవేట్ పార్టీల ప్రయత్నాన్ని వ్యతిరేకించి , తర్వాత కేంద్రము పరిష్కారాన్ని తిరిగి పరిశీలించాలని ప్రస్తుత కూరేటివ్ పిటిషన్ ను దాఖలు చేసింది. కొరత ఏర్పడినప్పుడు తలెత్తే , ఘటన క్రమమంలో సమేక్ష తీర్పులో స్పష్టంగా వివరించబడింది , కొరతలను పూరించడానికి మరియు అవసరమైన భీమా పాలసీలు తీసుకోవడానికి శ్రేయో రాజ్యమైనందువలన బాధిత ప్రయత్నముపైవుంచబడింది. ఆశ్చర్యకరంగా అటువంటి ఏ భీమా పాలసీ తీసుకోబడలేదని మాకుసమాచారముంది. భారత ప్రభుత్వము యొక్క ఈ తీవ్ర నిర్లక్ష్యము సమీక్ష తీర్పులోని ఆదేశములను ఉల్లంఘించుటే. ఈ విషయంలో కేంద్రాలు నిర్లక్ష్యలుగా వుంది ఆ తరువాత యు సి సి పై అటువంటి బాధ్యతనునెట్టలని ఈ కోర్టు అభ్యర్ధించరాదు.

47. అధికమొత్తం (టాప్ అప్ కోసం భారత ప్రభుత్వము యొక్క క్లెయిమును తెలిసిన న్యాయ సూత్రములో ఎటువంటి ఆధారము లేదు.ఒక పరిష్కాము చెల్లుతుందా లేక మోసాలు ద్వారా భంగపడిన కేసులలో అది రద్దు చేయాల్సివుంటుందా అటువంటి ఏ మోసమును భారత ప్రభుత్వము

వాదించలేదు, భాదితౌల సంఖ్య గాయాలు మరియు వ్యయములు సంబంధించి మాత్రమే వారి అకైక వివాదము అవి పరిష్కారము ఆయా సమయంలో ఆలోచింబడలేదు క్లైములు మరియు శీర్షిక క్రింద ఆమోదించబడినదిగా వాటికి లేన్ పరిష్కారాలు దశలో ఊహించారని నాటికి ప్రత్యేకించి వాదన కూడా లేదు. ప్రజలను పునరావాసముకొరకు వైద్య సదుపాయములు కొనసాగించాలనేది తెల్సిన విషయమే మరియు పర్యావరణ క్షీణత తప్పక ఉంటుంది. వాస్తవానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు, పరిస్థితిని అదుపులోకి వచ్చేట్లుగా ప్రదేశంలో విషపదార్ధాలను తొలగించడం లేక ప్రదేశాన్ని వినియోగం నుండి తీసివేయడంగాని చేయలేదని తద్వారా సమస్య తీవ్రతరమైందని , యూసీసీ యొక్క ఆరోపణ. ఏ సందర్భములోనైనా పరిష్కారము రద్దు చేయమని కోరడానికి ఇది ఒక కారణము కారాదు , ప్రత్యేకించి పరిష్కారము ప్రయోజనావశ్యకత దృష్ట్యా కుదరవల్సియుండగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 క్రింద, పరిస్కారములో మొత్తాన్ని పెంచడానికి (టాపింగ్ అప్) ఒక పద్ధతిని రూపొందించాలని అటార్నీ జనరల్ యొక్క ప్రతిస్పందన. యుసిసి తొలుత భరించడానికి అంగీకరించిన దాని కన్నా ఎక్కువ భారాన్ని మోపడం అనేది సరైన చర్య లేదా పద్ధతి కాదని మేము నమ్ముతున్నాము.

48. సంఘటన జరిగిన రెండు దశాబ్దాలకు పైగా ఈ సమస్యను లేవనెత్తడానికి కేంద్రం ఎటువంటి హేతుబద్ధతను అందించలేకపోయినందుకు మేము అసంతృప్తితో ఉన్నాము. బాధితుల గణాంకాలు , గతంలో ఊహించిన దానికన్న చాలా ఎక్కువగా వున్నప్పటికీ , అటువంటి క్లెయిములను సంతృప్తిపర్చడానికి మిగులు మొత్తంలో నిధులు అందుబాటులోనే వున్నాయి. వాస్తవానికి , సంక్షేమ కమీషనర్ 31-01-2009 ఉత్తర్వులో , దామాషా పరిహారంతోసహా , మోటారు వాహన ప్రమాద క్లెయిములతో పోల్చితే బాధితులను దాదాపు ఆరు రెట్లు పరిహారం పంపిణీ చేయబడిందని పేర్కొన్నది. 1989 లో సెటిల్మెంట్ సమయంలో ఉన్న రూపాయితో పోలిస్తే డాలర్ మార్పిడి విలువలో హెచ్చుతగ్గుల కారణంగా తమ క్లెయిము మొత్తాల్ని పెంచాలని కోరుతూ సంస్థలు వేసిన దరఖాస్తులో ఈ ఉత్తర్వు వచ్చినది. భోపాల్ గ్యాస్ లీక్ డిజాస్టర్ (ప్రొసెసింగ్ ఆఫ్ క్లెయిమ్స్) చట్టం ప్రకారం మరియు దానికింద రూపొందించిన స్కేలు కింద క్లెయిములు ఏదైనా పెండింగులో వున్నట్లైతే వాటిని చెల్లించడానికి ఆర్ బి ఐ వద్ద వున్న రూ.50 కోట్లను భారత ప్రభుత్వము వినియోగించవచ్చును.

49. ఈ దావాకు ముగింపు పలకడంకూడా చాలా ముఖ్యమైన అంశం. భారత న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న దృష్టాంతములో , ఇది మరీ ఎక్కువ , అక్కడ జాప్యం అనివార్యము. ప్రస్తుతంలాంటి వ్యవహారిక అపకృత్యాల క్లెయిములకు సంబంధించి ఈ ఆందోళన మరింత ఎక్కువ– ప్రతి ఒక్క

క్లెయిమెంటుకు సాక్ష్యం కావాలంటే, ఇది యు సి సి కి అనుకూలంగా పెండోరస్ బాక్సును తెరుస్తుంది. ఇది లబ్ధిదారులకు హాని కల్గిస్తుంది. విషాదం జరిగిన తక్షణమే డబ్బు అవసరం అంతేకాని మూడు దశాబ్దాల తర్వాత కాదు.

50. ఆ విధంగా , తొలి దశలోనే , పరిష్కార మార్గంలో ముగింపుకు చేరుకున్నది. దానిని తిరిగి తెరవాలను ప్రయత్నాలు విఫలమయ్యాయని రుజువైంది. ఇప్పుడు , రివ్యూ పిటిషన్లు వేయకుండానే భారత ప్రభుత్వముచే క్యురేటివ్ పిటిషన్లు వేయబడినవి. మా ముందున్న ప్రైవేట్ పార్టీలు , కేంద్రముయొక్క (కోట్ టెయిల్సు) కోటుతోకలపై సవారీ చేయాలని కోరుకున్నారు. ఇది మనం భరించగల్గేది కాదు.

ముగింపు:

51. పైన పేర్కొన్న అన్ని కారణాలవల్ల క్యురేటివ్ పిటిషన్ల స్వీకరణ సాధ్యం కాదని మా అభిప్రాయము మరియు పార్టీలు స్వంత ఖర్చులను వారే భరించాలి.

(సంజయ్ కిషన్ కౌల్) న్యాయమూర్తి

(సంజీవ్ ఖన్నా) న్యాయమూర్తి

(అభయ్ యస్.ఓకా) న్యాయమూర్తి

(విక్రమ్ నాథ్) న్యాయమూర్తి

(జె.కె.మహేశ్వరి) న్యాయమూర్తి

న్యూ ఢిల్లీ.
14-03-2023